

## ఆలోచనకు అవకాశమిస్తే చాలు

ఇంటర్మీడియట్ కూ, ఐఐటీ ప్రవేశపరీక్షకూ చదవటంలో భారీ తేడా ఉంటుందని కొందరు భావిస్తుంటారు. వాస్తవానికి ఇంటర్మీడియట్ సిలబస్‌ను పైమెట్టులో అధ్యయనం చేస్తే చాలని నిపుణులు చెపుతున్నారు.

పైథాగరస్ సిద్ధాంతాన్ని దీనికి ఉదాహరణగా చెప్పొచ్చు 'లంబకోణ త్రిభుజంలో కర్ణం మీది వర్గం, మిగిలిన రెండు భుజాల మీది వర్గాల మొత్తానికి సమానం (కర్ణం2 = భుజం2 + భుజం2)' అని ఇంటర్లో బోధిస్తారు. దీని అర్థం ఏమిటంటే- కర్ణం AC ని భుజం AB నీ, ఎత్తు BC ని భుజంగా చేసుకుని చతురస్రాలను నిర్మిస్తే కర్ణం భుజంగా ఉన్న చతురస్ర వైశాల్యం మిగతా రెండు చతురస్రాల వైశాల్యాల మొత్తానికి సమానమవుతుంది.



ఇంతవరకే చెప్పి వదిలెయ్యకుండా; 'చతురస్రాలకు బదులు సమబాహు త్రిభుజాలను నిర్మిస్తే వాటి వైశాల్యాల మధ్య కూడా ఇదే సంబంధం ఉంటుందా?' అని విద్యార్థిని ప్రశ్నిస్తే అతడు ఆలోచించటం మొదలుపెడతాడు. ఈ విధంగా నేర్చుకున్న పాఠాన్ని అవసరమున్నచోట అనువర్తింపజేసేలా విద్యార్థి తయారవ్వాలి. ఐఐటీలో ర్యాంకులు సాధించటానికి కావలసిన అర్హత అదే.

### ఏమిటి తేడా?

- ఇంటర్మీడియట్‌లో derivation ప్రధానంగా ఉంటుంది. వృత్తానికి స్పర్శరేఖా సమీకరణాన్ని ఉదాహరణగా తీసుకుంటే దీన్ని ఎలా కనుక్కోవాలన్నది ఇంటర్‌లో తెలుస్తుంది.
- కనుక్కున్న సమీకరణాన్ని సమస్య సాధనలో ఎలా ఉపయోగించాలన్నది ఐఐటీ జేఈఈకి అవసరం. తరగతిలో చదివినదాన్ని కొత్త పరిస్థితిలో అనువర్తింపజేయటం (application) ఇక్కడ ముఖ్యం.
- అసలు ఈ సమీకరణం ఏమిటనేది ఎంసెట్, ఏఐఈఈఈలలో అడుగుతారు. ఈ పరీక్షలకు జ్ఞాపకశక్తి, reproduction అవసరం.

# మలుపూ, గెలుపూ ఇంటర్‌తోనే!

... లాభదాయకం' అనే భావన

... తరగతులకు హాజరు కావట

... నిపుణులు ఏమంటున్నారు?



## భవిష్యత్తుకు సోపానం

– డి. కృష్ణమూర్తి (గణిత అధ్యాపకుడు)



ఎంసెట్, ఏఐఈఈఈ, ఐఐటీ జేఈఈల్లో ర్యాంకు సాధించటానికి ఇంటర్మీడియట్ సోపానమే గానీ అవరోధం ఎంతమాత్రం కాదు. ఈ మూడు పరీక్షలూ రాయటానికి అర్హత కలిగించే పరీక్ష ఇంటర్ కాబట్టి ఈ సిలబస్‌పై విద్యార్థి పట్టు సాధిస్తే అది విద్యార్థి జీవితంలో వేసే ప్రతి అడుగునూ సులభతరం చేస్తుంది. రాసే ప్రతి పరీక్షకూ పునాది అవుతుంది. ఎందుకంటే basics, fundamentals ఇంటర్మీడియట్ స్థాయిలో చాలా చక్కగా ఉంటాయి. కేవలం మార్కులు సాధించాలనే దృష్టితోనే కాకుండా విద్యార్థి భవిష్యత్తుకు పునాది వేసేవిధంగా సిలబస్‌ను బోధిస్తే ఏ కోచింగ్ సెంటరుకూ వెళ్లకుండానే విద్యార్థి ఐఐటీలో సులభంగా సీటు సాధించవచ్చు

ఐఐటీ ప్రవేశపరీక్షలో ప్రతి సబ్జెక్టులో అడిగే ప్రతి ప్రశ్నా ఇంటర్మీడియట్ సిలబస్‌లోని ఒకటి లేదా ఎక్కువ పాఠ్యాంశాలను ప్రామాణికంగా తీసుకుని రూపొందిస్తారు. అంతేగానీ బీఎస్‌సీ సిలబస్‌నుంచో, ఎంఎస్‌సీ సిలబస్‌నుంచో ఏమాత్రం ఉండదు. కానీ ప్రశ్నించే విధానం విశ్లేషణాత్మకంగా ఉంటుంది. అందుకని ఐఐటీ ప్రవేశపరీక్షలో ర్యాంకు సాధించాలంటే ఇంటర్మీడియట్ సిలబస్‌ను అన్ని కోణాలనుంచీ క్షుణ్ణంగా చదవాలి. ఆ సిలబస్‌పైనే ఇతర పుస్తకాల్లో లభించే తికమక ప్రశ్నలను సాధించే ప్రయత్నం చేయాలి. ఈ విషయంలో నాణ్యత, నైపుణ్యం ఉన్న కోచింగ్‌సెంటర్ల సహాయం తీసుకోవచ్చు. కానీ ఎంతోమంది విద్యార్థులు ఇంటర్మీడియట్ క్లాసులకు హాజరుకాకుండా కోచింగ్ సెంటర్లకు వెళ్లటం, దూరవిద్య ద్వారా వారు పంపే స్టడీ మెటీరియల్‌ను సాధించే వ్యర్థ ప్రయత్నం చేస్తున్నారు. ఇంటర్మీడియట్ సబ్జెక్టు అనేది అమృతంలాంటిది. అది మనవద్ద ఉంటే ఎంసెట్, ఏఐఈఈఈ, ఐఐటీ జేఈఈ ... ఇలా ఏ పాత్రలో కావాలంటే ఆ పాత్రలో పోసి దానికి ఆ రూపం తెప్పించే వీలుంటుంది.